మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, అక్టోబర్ 22, 2023 పేజీలు :



# బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతం

- బిఆర్ఎస్ అంటే ప్రతిపక్షాల వెన్నులో వణుకు
- ఉమ్మడి జిల్లాలో మొత్తం సీట్లు గెలుస్తాం
- తెలంగాణ ఇచ్చింది.. కాంగ్రెస్ అయితే..! దేశానికి స్వాతంత్రం ఇచ్చింది బ్రిటిష్ వాళ్లే అనుకోవాలా !
- కరోనాతోనే రుణమాఫీ ఆలస్యం..
- పాలకుర్తికి రావాలంటే ప్రతిపక్షాలకు భయం
- పెద్దవంగర, తొర్రూర్, పాలకుర్తి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకుల బీఆర్ఎస్‌లో చేరిక
- సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు

**పాలకుర్తి/పెద్దవంగర, అక్టోబర్ 21,** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది మేమే అని చెప్పుకుంటున్న కాంగ్రెసోళ్లు.. బ్రిటిష్ వాళ్ల విముక్తితో దేశానికి ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాట ఫలితంగా వచ్చిన స్వాతంత్రం.. ఇచ్చింది బ్రిటిష్ వాళ్లే అనుకోవాలా..? సమాధానం చెప్పాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిరుపేదల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ఓ అద్భుతమని.. దాంతో ప్రతిపక్షాల్లో వణుకు పడుతోందని.. ఉద్యమ నేతగా నిరుపేదల కష్టాలు తెలిసిన కేసీఆర్ మేనిఫెస్టోతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గానికి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా, ఎన్నో విధాల పథకాలను అందించారన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు అందించిన పథకాలే.. మూడోసారి కేసీఆర్ కు పట్టం కట్టడం ఖాయమన్నారు. 60 ఏళ్లు పాలించి ఆగం చేసి కొత్తగా ఏదో చేస్తామంటే ఎట్లా. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మరని హక్కుల కోసం ఉద్యమాలు చేసిన ప్రజలనీ పేర్కొన్నారు. కరోనాతో రాష్ట్రంలో కొంత అభివృద్ధి ఆలస్యం అవుతుందని, రైతులకు సైతం రుణమాఫీ కొంత ఆలస్యమైందని, ఏ ఒక్క రైతుకు రుణమాఫీ ఆగదు అన్నారు. – ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల గెలుపు ఖాయం.. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ వేనని, గెలుపు ఖాయమని, అధిక మెజార్టీ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. 12 అసెంబ్లీ స్థానాలను అధిక మెజార్టీతో గెలిపించి. సీఎం కేసీఆర్ కు అందిస్తామన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఎవరు వచ్చినా పోటికి సిద్ధమని ప్రజలకు దయన్నపై అభిమానం ఉందని, పాలకుర్తి ప్రజలకు కష్టకాలంలో అండగా నిలిచానని. అదే రీతిలో కష్టకాలంలో జరిగిన అన్ని ఎన్నికల్లో ప్రజలు ఆదరించి ఎన్నికల్లో గెలిపించి ఆదుకున్నారని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల్లో జరిగే -మిగతా 2లో

# పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**





**వరంగల్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూనే వారి స్ఫూర్తిగా విధుల్లో రాణిస్తూ ప్రజలకు సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ శనివారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా న్యాయమూర్తి రాధాదేవి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు పి ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా, డిసిపి లు మురళీధర్, రవీందర్ తో పాటు అదనపు ఏసిపి లు, ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్ఛాలు వుంచి నివాళులు అర్పించిన పిదప ఆర్ఐ చంద్రశేఖర్ -మిగతా 2లో

## పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రక్రియపై

# అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**





**ములుగు, అక్టోబర్ 21, మనం న్యూస్ :** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై సెక్టోరల్ ఆఫీసర్స్, మాస్టర్ మాస్టర్ ట్రైనర్స్ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్, నిబంధనలు -మిగతా 2లో

## కేసీఆర్

# తెలంగాణాకు శ్రీరామ రక్ష

- బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు
- ప్రజల మేలుకోరి సేవ చేయడమే నాకు తెలుసు
- కారు గుర్తుపై ఓటు వేసి నన్ను మరో మారు ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, అక్టోబర్ 21, మనం ప్రతినిధి :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 25 వ డివిజన్ లో వివిధ పార్టీల నుండి మొయినొద్దీన్ వారి మిత్రబృందం సుమారు 100 మంది, జన్ను స్కైలాబ్ వారి మిత్రబృందం సుమారు 50 మంది -మిగతా 2లో

# వరంగల్ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావు పద్మ



**హనుమకొండ, అక్టోబర్ 21, మనం న్యూస్ :** హనుమకొండ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావు పద్మ కు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా ఉన్న రావు పద్మ కు టికెట్ రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు ..



**వరంగల్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు కు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది.

# అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, అక్టోబరu 21, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరంగల్ గిర్మాజీపేట మార్కండేయ వీధిలోని శ్రీ పద్మశాలి సేవా సంఘ భవనంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవనిధి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల...

**మొదటి పేజీ తరువాయి.....** సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్-క్రెస్ట్' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య ఉన్నా వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

# ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి



**ములుగు, అక్టోబర్ 21, మనం న్యూస్ :** రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల ఈవీఎం గోడౌన్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లోని ములుగు నియోజక వర్గంనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

# దుబాయ్‌లో ఘనంగా కృతజ్ఞత కూడిక

**-చక్కని వాఖ్యం అందించిన బ్లెస్సీవెస్లీ**






దుబాయ్ మనం న్యూస్: దుబాయ్ స్కాలర్ స్కూల్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ లులు హైపర్ మార్కెట్ వెనుకాల ఐక్యూసియాస్ దుబాయ్‌లో క్రెస్ట్ వర్షిప్ సెంటర్ దుబాయ్ మొదటి వార్సికోత్సవ ఉత్సవాలు రివైవల్ మీటింగ్ ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా బ్లెస్సీవెస్లీ హాజరై అద్భుత వ్యాఖ్యం అందించారు. అందరు వాఖ్యం విని ఆత్మలో బలపడ్డారు.

# బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతం

**మొదటి పేజీ తరువాయి.....** పోటీకి రావాలంటే. ప్రతిపక్షాల్లో వణుకు పుట్టి భయం పట్టుకుందన్నారు. ఎవరు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధమన్నారు. ఓటు అడిగే హక్కు, దమ్ము, ధైర్యం తమకే ఉందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే టూరిస్టుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర, తొర్రూర్, పాలకుర్తి మండలాలకు చెందిన కొరిపల్లి, ఉప్పరగూడెం, ఇరవెన్ను, గోపాలగిరి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు చర్లపాలెం,గోపాలగిరి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 1వ వార్డు సభ్యులు కర్ర మౌనిక - ప్రశాంత్ రెడ్డి, కర్ర శ్రీకాంత్ రెడ్డి, గోపాలగిరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ధర్మారపు ఉప్పలయ్య, ధర్మారపు నర్సయ్య, ఎనమాల అనిల్, ధర్మారపు మధు, ఈరవెన్ను గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన బొట్టు రఘుపతి, శకిలం ప్రభాకర్, కొడిశాల వనేష్, జానీ, రాజు, బండి రాజు, కోడి శంకర్, కొడి శాల సోమయ్య, పెద్దవంగర మండలం కొరిపల్లి, ఉప్పరగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బొటుమంచి ఆనంద్, ఉట్ల నర్సిరెడ్డి, పెద్ది కొమురయ్య, పెద్ది వెంకటయ్య, అనిల్, పాశం యాకయ్య, వెంకటేశం, ఎండీ రహీమ్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రక్రియపై ...

**మొదటి పేజీ తరువాయి.....** హైలైట్ చేసుకోవాలని, మనం నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రెసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, వారికి ఉన్న హక్కులు, బాధ్యత లను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని, ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ నూతన సూచనలు ఆదేశాలు జారీ చేస్తుందని వాటిని పాటించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ అంకిత్ మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా ఎన్నికలు నిర్వహించుట కోసం ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించుకొని వాటికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో వంద మీటర్ల పరిధిలో రెండు రోజుల వరకు ప్రిసైడింగ్ అధికారికి జ్యుడీషియల్ హక్కులు ఉంటాయని, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ ఎం. పట్టాభి ద్వారా ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ బి సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్లు, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తెలంగాణాకు శ్రీరామ రక్ష

**మొదటి పేజీ తరువాయి...** మొత్తంగా 150 మంది ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండిబజార్ నిజాంపూర లోని డైమండ్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అనేది తెలంగాణ సాధించుకోవాలి అనే కారణంతో పుట్టింది, సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చి నిరుపేద నిర్మూలన చేసుకోవాలి బ్రహ్మాండంగా వ్యవసాయం ఉండాలి అద్భుతంగా కరెంటు రావాలని, సాగు నీరు ఉండాలి, ఉపాధి కల్పన జరగాలి, మంచి వైద్యం అందించాలని మన ప్రజలు అందరు గొప్పగా బతకాలి ఆనే దృఢ సంకల్పంతో ఎందరో విద్యార్థులు అమరుల అవుతుంటే ఆ బిడ్డలందరు ఎందుకు అమరులుకావలని నేనే చావో రేవో తేల్చుకుంటా అని ఆమరణ నిరాహారదీక్ష చేసి చావు నోట్లోకి వెళ్లి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని ఎమ్మెల్యే అన్నారు. నేడు సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజలు కేసీఆర్ పథకాల ద్వారా ఫలాలు అందుతున్నాయని నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్స్, గృహలక్ష్మీ, దళితబంధు, మైనారిటీ లోన్, బిసి లోన్స్, ఇతర పథకాల ద్వారా సాయం అందుతుందని, నియోజకవర్గంలో 7 గురుకులాలు ఏర్పాటు చేసి మంచి విద్యను అందిస్తున్నామన్నారు. కేసీఆర్ లాంటి నాయకుడు ఈ దేశంలో ఎవరు లేరని ప్రజల మేలుకొని కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించారన్నారు.

రానున్న రోజుల్లో ఆసరా పెన్షన్ 2000 నుండి 5 వేలకు పెంచడం జరుగుతుందని, వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచడం జరిగిందని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తారని, మహిళల అభ్యున్నతికి నెలకు 3000 భృతి అందిస్తారని, ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల వైద్యం చేయించుకోవడానికి వెసులుబాటు కల్పిస్తారని రైతులకు రైతుబంధు ఇతర పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా మేనిఫెస్టోను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 313 కోట్లతో రింగ్ రోడ్డు, మెగా టెక్స్టైల్ పార్కులో మూడు కంపెనీలు నెలకొల్పడం జరిగింది మన ప్రాంత బిడ్డలకు పదివేల ఉద్యోగాలు వస్తాయి తెలంగాణ సాధించుకున్నాం కాబట్టే నేడు ఈ అవకాశాలన్నీ మనకు దొరుకుతున్నాయి,

# వరంగల్ తూర్పులో బీజేపీ కి భారీ షాక్

## -బిఆర్ఎస్‌లోకి ఒంటెల ప్రసాద్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** 32 వ డివిజన్ కు చెందిన బీజేపీ డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఒంటెల ప్రసాద్ శనివారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ లో చేరిన ప్రసాద్ ను కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది అని పేర్కొన్నారు.పార్టీ లో చేరిన ప్రసాద్ మాట్లాడుతు వరంగల్ తూర్పు లో ఎమ్మెల్యే నరేందర్ అన్న చేసిన అభివృద్ధి, తూర్పు లో మరొకసారి నరేందర్ అన్న విజయకేతనం ఎగురవేస్తున్న సందర్భంగా పార్టీ లో చేరడం జరిగింది అని అన్నారు.

# కోనారెడ్డి చెరువు మరమత్తులో నాణ్యత లోపం



**వర్ధన్నపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువు కట్ట మరమత్తులో నాణ్యత ప్రమాణం పాటించడం లేదని మాజీ శాసనసభ్యులు బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆరోపించారు. కోనారెడ్డి చెరువు మత్తడి ఎత్తు తగ్గిస్తే నీటిమట్టం తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 14 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తే భవిష్యత్తులో చెరువు దెబ్బ తినే ప్రమాదం తెలిపారు. మూడు సంవత్సరాలు అవుతున్న పనులు నత్తనడకన సాగడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు మత్తడి తగ్గించడంపై ఉన్నత అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని లేకుంటే బిజెపి పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతానని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిటురి రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, కొండేటి సత్యం, పెద్దురీ రాజ్ కుమార్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయండి



**వర్ధన్నపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈనెల 24 న జరిగే మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలని మండల ఇంచార్జి గోలి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో కాంప్లిమెంట్ రిలీజ్ చేయగా దీనికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకరణను జరగబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదిలాబాద్ టు హైదరాబాద్ వరకు నిర్వహించ తలపెట్టిన రథయాత్ర మన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది ఈ రథయాత్రను వర్ధన్నపేట నియోజకవర్గం మాదిగ మాదిగ ఉపకులాలు వర్గీకరణ సమర్థించే అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాసాని గోపాల్ మాదిగ, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాతల్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ మాదిగ, ఎం ఇఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ, వర్ధన్నపేట నియోజకవర్గ కో ఇంచార్జ్ తాళ్ల రమేష్ మాదిగ, బిరుగోపాల్ మాదిగ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నరేందర్ ఎన్నికల ఖర్చుకు సాఫ్ట్ వేర్ ఉద్యోగి సాయం

**- తన నెల జీతం నుండి 10 వేలు అందజేత**

**- బంపర్ మెజారిటీతో గెలవాలంటూ ప్రచారం**



**వరంగల్ టౌన్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గెలుపు కాంక్షిస్తూ రోజురోజుకు ఎక్కడికక్కడ ప్రజలంతా ఏకమై ఏకగ్రీవ తీర్మానాలు మరోవైపు ఎమ్మెల్యేకు వాడవాడనా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. చిన్నపిల్లల నుండి పండు ముసలి వాళ్ళ వరకు ఎమ్మెల్యే నరేందర్ గెలుపుకై తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు అందులో భాగంగా 23 వ డివిజన్ కొత్తవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కట్ల వెంకటేష్ తన నెల జీతం నుండి 10 వేల రూపాయలను ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు నిమిత్తము శివనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేందర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని ఎక్కడ చూసినా బ్రహ్మాండమైన రోడ్లు కనిపిస్తున్నాయని ఇంత గొప్పగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్ మరో మారు గెలిస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజల తలరాతలు మరిపోతాయని వారి గెలుపులో నేను కూడా భాగస్వామ్యం అవ్వాలని ఉడతాభక్తి సాయంగా ఎమ్మెల్యేకు అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కట్ల వెంకటేశ్ తో పాటు వారి మిత్రులు సునీల్, యాదవ్, గణేష్ పాల్గొన్నారు.

## దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేసిన

# ఉష దయాకర్ రావు



**రాయపర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో దేవీ శర్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రము లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాతకు ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉష దయాకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిమి రెడ్డి, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ రామచందర్, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేందర్ రావు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన నమోదు



**నర్మెట్ట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యువజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని మండలంలోని బిజెపి కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ధారావత్ రాజు మాట్లాడుతూ 18 బీసీ కులాలలో వారి కులవృత్తులను అభివృద్ధి చేయడం కోసం కుటుంబంలో ఒకరికి వడ్డీ లేని రూపాయలు మూడు లక్షల ఋణం అందించబడుతుందని తెలిపారు. అర్హులైన వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో వచ్చి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ పోలు రాజు, మండల ఉపాధ్యక్షుడు రాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి పార్టీకి చెందిన

# 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



**నర్సంపేట రూరల్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** బందంపల్లి గ్రామం నుండి బిజెపి పార్టీకి చెందిన ముఖ్య నాయకులు శనివారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. పార్టీలో చేరిన వారిలో అకాల సర్పంచ్ బిజెపి (గ్రామ పార్టీ అధ్యక్షులు), వడ్డేపల్లి కృష్ణ (మాజీ ఎంపీటీసీ, సర్పంచ్), కొత్తూరి లక్ష్మి (7 వ వార్డు), ఎక్కటి రాజి రెడ్డి (మాజీ వార్డు మెంబర్), హుస్సేన్ పల్లీ సుధాకర్, కొత్తూరి శ్రీనివాస్, కోదాటి సమ్మ రావు, కోదాటి రాంబాబు, అమల రాజు, కొత్తూరి ప్రభాకర్ (బిజెపి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి), మోర్తల రామరావు, హుస్సేన్ పల్లీ రాజు, శ్రీకాంత్, లింగుదారి చిన్న వీరన్న, లింగుదారి రాజేశ్వరరావు, ఈసంపెల్లి క్రిష్ణ, వడ్డేపల్లి రాజు, వడ్డేపల్లి రాజేష్, వడ్డేపల్లి ఆనందం, కొత్తూరి రమేష్, కొత్తూరి సురేష్, కొత్తూరి రాములు, కొత్తూరి నర్సయ్య, ఎలిగోండ కుమార్, దొట్ల సురేష్ ఉన్నారు. వీరిని మండల, స్థానిక నాయకులు పార్టీ లోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన పోలీసులు



**కాజీపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వరంగల్ సీపి అంబర్ కిషోర్ ఝా ఉతర్వు మేరకు కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం తార గార్డెన్స్ వద్ద బ్లడ్ డొనేషన్ క్యాంపు ఆరేంజ్ చేశారు. కాజీపేట సబ్ డివిజన్ పోలీసులు, ప్రజలు రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ సీపి అంబర్ కిషోర్ ఝా, కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, కాజీపేట ఇన్స్పెక్టర్ సార్ల రాజు, సిహెచ్ లలిత, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, కాజీపేట సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ఈ నెల 27 న గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ భట్టుపల్లి ఎస్సార్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభా స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలిలో స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, పార్కింగ్, సీటింగ్ వంటి ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరువనున్న ఈ ప్రజా ఆశీర్వాద సభలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. అలాగే నియోజకవర్గ ప్రజలు సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి మీ ఇంటి బిడ్డగా వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛందంగా తరలి వచ్చి సభను విజయవంతం చేసి నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార రథాలకు పూజ చేసి ప్రచారం నిర్వహించిన దాస్యం వినయ్ భాస్కర్



**కాజీపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట జంక్షన్ లో కొబ్బరికాయలు కొట్టి బిఆర్ఎస్ ప్రచార రథాలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభించారు. అనంతరం కాజీపేటలో రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి షాపుల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అనేక సంక్షేమ పథకాలతో దూసుకుపోతుందన్నారు. గడప గడపకు, ఇంటి ఇంటికి ప్రతి ఒక్క పథకం చేరువయ్యేలా, అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉన్నాయని, దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి అభివృద్ధి పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. సబండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినటువంటి కెసిఆర్ ని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని అన్నారు. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉన్న నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ శనివారం పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ (కట్టాయ్యపల్లి) కి చెందిన తౌటి చేరాలు అనారోగ్యంతో మృతి చెందాడు విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, వార్డ్ సభ్యులు మేడి అనూష ఎల్లాగౌడ్, వనపర్తి శోభాచేరాలు ఉన్నారు.

# ఎర చూపుతూ పార్టీలోకి లాగుతున్నారు

**-జెడ్పీటీసీ వైఖరి మార్చుకోవాలి**
**-కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి**



**లింగాల ఘనపురం, అక్టోబర్ 21, మనం న్యూస్ :** గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఎరవేసి ప్రలోభాలకు గురిచేస్తూ బిఆర్ఎస్ పార్టీలోనికి చేర్చుకోవటం రాజకీయంగా వ్యభిచారం చేసినట్లే అని కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వడిచర్ల గ్రామంలో మండల అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్ (నర్సింహులు) ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహిస్తూ ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు శివ కుమార్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుంది అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ లోకుట్ల ప్రవీణ్, నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్, మండల అధికార ప్రతినిధి భీమరాజు, మండల నాయకులు మందపురం ఉపేందర్, బర్ల కుమార్, బూడిద సదానందం , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు జోగు పరశురాములు, ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పసునూరి ఉపేందర్, మాజీ ఎంపిటిసి జోగు సోమ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ గండి అంజయ్య, సీనియర్ నాయకులు కోతి రాములు, ఎరుకల రాములు, కానుగంటి కిష్టయ్య, బేతి విఠోబా, సల్ల సత్యం, గుండా అబ్బయ్య, గండి సోమయ్య, యాకూబ్, యువజన కాంగ్రెస్ నాయకులు దూసర్ శంకర్ గౌడ్, కానుగంటి సందీప్, గండి కార్తీక్, కొలుపుల నరేష్, గుండ పాండు, పసునూరి అనంత యాదగిరి, కిష్టయ్య, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌కి రాజీనామా కాంగ్రెస్‌లో చేరిక

**-కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి**



**చెన్నారావుపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీకి పలువురు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో శనివారం మండలంలోని పుల్లయ్య బోడు తండ గ్రామం నుండి వార్డ్ సభ్యులు అజ్మీర గాగమ్మ భద్రు నాయక్ తోపాటు 15 కుటుంబాలు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య ఈర్యా, క్లస్టర్ బాద్యులు మాజీ ఎంపీటిసి బిళ్ళ ఇంద్రసేనా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్యల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దన రమేశ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, బొజేర్వు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు భిక్షపతి, ఉప సర్పంచ్ కుసుమ సతీష్, నాయకులు నూకల సాంబరాజు, సారయ్య, లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ, డిపిఓ





**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 21, మనం న్యూస్ :** మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ములుగు ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్యలు శనివారం పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాట్లపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస అవసరాలు అయిన త్రాగునీరు, కరెంటు, రహదారి సౌకర్యం వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించారు. పరిశీలించిన వారిలో తహసిల్దార్ ఎస్ సమ్మయ్య, ఎంపీడీఓ అడ్డూరి బాబు, డిప్యూటీ తహసిల్దార్ మహేందర్, ఎంపీఓ హనుమంతరావు, రికార్డ్ అసిస్టెంట్ రాజేష్ ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీల వితరణ






చిల్పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ ఆధ్వర్యంలో 10 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ నేతృత్వంలో జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు సౌజన్యంతో మండలంలోని శివునిపెల్లి, చంద్రు తండ, మాన్సింగ్ తండా, మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ కెసి యువాణి జాన్ బన్నీ, కార్యదర్శి నిర్మల, కోశాధికారి మంజుల, జోన్ చైర్మన్ ఆమంచ మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ ఆమంచి మధుసూదన్ మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో రెండు బెంచీలు, శివునిపెల్లి శివాలయంలో ఐదు బెంచీలు, చంద్రు తండ, మాన్సింగ్ తండాలలో మూడు బెంచీలను దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. బెంచీల ఏర్పాటుకు ముందుకొచ్చిన పాలకుర్తి సోమశేఖర్, గౌడ లక్ష్మీనారాయణ, గోలి ప్రశాంత్, ఆమంచ మధుసూదన్, పార్సి హనుమంతరావులకు అభినందనలు తెలిపారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ సోమశేఖర్, గన్ను రమేష్, వీటి శ్రీనివాస్, డాక్టర్ కరుణకర్ రెడ్డి, గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం :

లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దాదాపు 1000 మందికి అన్నదానం చేసినట్లు క్లబ్ బాధ్యులు లయన్ గన్ను రమేష్, గోలి శ్రీనివాస్, గుండేటి సంపత్, పాలకుర్తి సోమశేఖర్, మహంకాళి విజయ్, గట్టు రమేష్ లు తెలిపారు.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు గెలుపు కోసం కార్ల భారీ ర్యాలీ

**రాయపర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ :** దయన్న గెలుపే లక్ష్యంగా హైదరాబాద్ లో స్థిరపడ్డ పాలకుర్తి నియోజకవర్గనికి చెందినడ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 200 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారము ఉదయం నుండి నియోజకవర్గం వ్యాప్తంగా డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 200 కార్లతో భారీ ర్యాలీ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయన్నకు మద్దతుగా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించి రాయపర్తి



మండలానికి చేరుకోగా అర్ అండ్ అర్ కాలనీ వద్ద ఆ ర్యాలీ ని స్వాగతం పలికి జెండా ఊపి ప్రారంభించిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ కరీమాబాద్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎస్ఆర్ఆర్ తోట 60 ఫీట్ రోడ్డు వద్ద ఆకుతోట అనురాధ రమేష్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు

## పెరుకవాడ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెరుకవాడలో శివ్ సేనా గణపతి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలోప వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు మీరువెల్లి వినయ్, బిఆర్ఎస్ యూత్ నాయకులు బండ్లమూడి నాగచరణ్, రామ్‌కి యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవకు ప్రశంసా పత్రాన్ని అందించిన కమిషనర్



**వరంగల్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ కు చెందిన సామాజిక సేవ రత్న, హెడ్ కానిస్టేబుల్ గుండా బత్తిన జయరాజ్ ఇప్పుటి వరకు 33 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా శనివారం పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు పోలీస్ విభాగం గర్వించాలని, అతని స్ఫూర్తిగా అందరూ సామాజిక సేవ చేయుటకు ముందుకు రావాలని ఆయన కోరారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ శివనగర్, అక్టోంబర్ 21, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా పెరుకవాడ రైల్వేగెట్ లో శ్రీ హనుమాన్ నవయువత గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఆ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసి, బిఆర్ఎస్ నాయకులు, 33 వ డివిజన్ ఇంచార్జ్ వడ్డే కోటి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు మీరిపల్లి వినయ్, డివిజన్ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున హజరయ్యారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ శివనగర్ లో దేవి భ్రమరాంబిక ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేవి భ్రమరాంబిక ఉత్సవ కమిటీ సభ్యులు పగడాల సతీష్, పోనకంటి కృష్ణకుమారి, బారిశెట్టి ఉమా, పరిజాతం, వైష్ణవి, తాళ్లపెల్లి ఉమా, తోగారి వేణు, నూనె శంకర్, బత్తుల రమేష్, బోడాకరి మధు డివిజన్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం





## వెస్ట్ జోన్ డిసిపి సీతారాం

**రఘునాథపల్లి, అక్టోబర్ 21, మనం న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని వెస్ట్ జోన్ డిసిపి సీతారాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అమరులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా రక్షణ ధ్యేయంగా పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ధన ప్రాణాలను కాపాడుటలో ముందు వరుసలో పోలీసు శాఖ నిలుస్తుందని ఆయన అన్నారు. పోలీసు ఉద్యోగం అనేది ఛాన్స్ కాదని ఛాయిస్ అని అదే సంకల్పంతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని అన్నారు. రానున్న ఎన్నికల క్రమంలో పోలీసులు అందరూ కలిసికట్టుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చుడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ ఏసిపి శ్రీనివాసరావు, జనగామ ఏసిపి దేవేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసిపి రఘు చందర్, రఘునాథపల్లి రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తో పాటు వివిధ మండలాల సిఐ లు సాయి, రాజు, రమణ, ఎస్ఐ లు రఘుపతి, వినయ్ కుమార్, హరికృష్ణ, సతీష్, నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, శ్వేతా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక



**పాలకుర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ :** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, శనివారం రాష్ట్ర పంచర శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వాళ్లకు తగిన గుర్తింపు గౌరవం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బొట్టు రఘుపతి, శకిలం ప్రభాకర్, కొడిశాల వనేష్, జానీ, రాజు, బండి రాజు, కోడి శంకర్, కొడిశాల సోమయ్య తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి



**పాలకుర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వావిలాల సిరిసన్నగూడెం కంబాలకుంట తండా గూడూరు శివారు జానకిపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన బ్రతుకులు మారాలన్న, మన నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ రావాలి, కాంగ్రెస్ గెలవాలని కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని రైతులకు రుణమాఫీ అవుతుందని ఆమె అన్నారు. తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను మాట తప్పకుండా వెంటనే అమలు చేస్తామని ఆమె అన్నారు. 9 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర మెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి తొమ్మిది సంవత్సరాల చేయని అభివృద్ధి, ఐదు సంవత్సరాలు చేసి చూపిస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదేళ్లు మీ అభివృద్ధి కోసం నేను కష్టపడతానని నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి నాయకులు జలగం కుమార్ కారుపోతుల శ్రీనివాస్ బైరు భార్గవ్ ఆదినారాయణ వేణు నరేష్ ఐలేష్ భాస్కర్ అనిల్ పాపయ్య శంకరయ్య సోమయ్య యాకయ్య ఉప్పలయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య మిత్ర బృందం



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి-ఫామ్ అందుకున్న సందర్భంగా ఆర్యవైశ్య మిత్ర బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఇస్తామంటూ వారు తెలిపారు. ఆర్యవైశ్య మిత్రబృందం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, కోశాధికారి దొడ్డ మోహన్ రావు, మంచాల కృష్ణమూర్తి, తోట నరసింహారావు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల కరీమాబాద్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ ఉర్సుగుట్ట సమీపంలోని నాని గార్డెన్ లో జరిగిన దిండిగల సోమేశ్వర్ కుమార్తె వైష్ణవి నూతన ఫల పుష్పాలంకరణ వేడుకకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం హాజరై చిన్నారిని ఆశీర్వదించంచారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం



**చిల్పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్ర రంగాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేద మంత్రోత్సవాలతో కన్నుల పండుగగా జరిగింది. పరిసర గ్రామాల నుండి అనేక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అంతేగాక హనుమకొండ, జనగామ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు చిల్పూర్ గ్రామ సర్పంచ్ ఉద్యమారి రాజ్ కుమార్, సంతోష, ఉద్దేమారి అనిల్ కుమార్, మమతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాన్నదానం



**రఘునాథపల్లి, అక్టోబరు 21, మనం న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ సంఘం భవనం వద్ద ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శనివారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, సర్పంచ్ పోకల శివకుమార్, ఆర్య క్షత్రియ సంఘం నాయకులు మారజోడు రాంబాబు, చీమలపాటి శ్రీ నివాస్, కౌడగాని మోహన్ రావు, లక్ష్మణ్, రఘు, రవిందర్, శరత్, భాను తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్



**భువనగిరి, అక్టోబర్ 21 :** భువనగిరి నియోజకవర్గం భువనగిరి మండలంలోని రెడ్డి నాయక్ తండా, పిబి తండాలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వళ్ళందాస్ ఆదినారాయణ, ఆర్టిఐ జిల్లా చైర్మెన్ మహేష్ నాయక్, మండల నాయకులు కోట మహేందర్, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఓరుగంటి ఆంజనేయులు, మోహనరెడ్డి, మండల మహిళా అధ్యక్షులు పిట్టల రజిత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, మండల కార్యదర్శులు విట్టల్ వెంకటేష్, లూర్దయ్య, సంయుక్త కార్యదర్శులు సోకం రాజశేఖర్, గంగాదేవి రవి, పాండు నాయక్, గులాం రసూల్, ఎరుకలరాజు, పిట్టల వెంకటేష్, పులి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు రఘు నాయక్, గాదె కరుణాకర్, సత్యనారాయణ, నర్సింహా నాయక్, నరేష్, ఉప సర్పంచులు తిరుపతి నాయక్, శ్రీను నాయక్, దశ్రు నాయక్, పాచ్య నాయక్, దేవి సింగ్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చండికా దేవి అలంకరణలో చండికా అమ్మవారు



**పాలకుర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు చండిక అమ్మవారు శ్రీ చండీకాదేవి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా చండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ బి లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు



**చెన్నారావుపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** నేడు ఆదివారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలోని పలు గ్రామాలలో గ్రామ సర్పంచులు సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. మహిళలు బతుకమ్మలను తీసుకువెల్లే రహదారులకు ఇరువైపుల మిరుమిట్లు గొలిపే సిరీస్ లైట్లను అమర్చారు. అలాగే బతుకమ్మ ఆడే ప్రదేశాలను శుభ్రం చేయించి ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా మహిళలు బతుకమ్మ ఆటపాటలను ఆడి పాడడానికి మైక్ సౌండ్లు, డీజే లను ఏర్పాటు చేయించారు.

# ప్రభు కృప వినయ్ భాస్కర్‌పై ఉంటుంది



**కాజీపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ఏసు ప్రభు కృప ఎల్లప్పుడు మీపై ఉంటుందని బిషప్ ఉడుముల బాల ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ని ఆశీర్వదించారు. బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ శాసనసభ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ పడుతున్న నేపథ్యంలో దాస్యం వినయ్ భాస్కర్ శనివారం బిషప్ బాల ఆధ్వర్యంలో కాజీపేట ఫాతిమానగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వమానవ సౌభ్రాతృత్వానికి పాటుపడాలని బిషప్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాల పండుగలను గౌరవించడం, నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా దుస్తుల పంపిణీ, చర్చిల నిర్వహణకు నిధులు అందించడం బిఆర్ఎస్ ప్రభుత్వం మానవత్వం కలిగిన ప్రభుత్వానికి నిదర్శనం అని కొనియాడారు.ఎన్నికల్లో వినయ్ భాస్కర్ విజయం సాధించాలని దీవించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు జీవిత స్ఫూర్తితో అన్ని వర్గాలకు సేవ చేసేందుకు రాజకీయం ఒక మార్గమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తోందని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ కానుకలను అందిస్తోందని అన్నారు.పాస్టర్లకు గౌరవిస్తోందని వివరించారు. దళితులకు,క్రిస్టియన్లకు,మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వెనకబడి వర్గాలకు అభ్యున్నతి విద్య,రాజకీయ,ఉద్యోగ,పారిశ్రామిక రంగాల్లో ప్రత్యేక వెసులుబాటును తెలంగాణ ప్రభుత్వం 9 ఏండ్లలో అందించిందని,రానున్న రోజుల్లో సైతం అండగా నిలుస్తుందని వివరించారు.

### నిరుపేద ప్రజలకు ఇంతవరకు

# ఒక్క డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేని ఎమ్మెల్యే అవసరమా ?





**హనుమకొండ, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్రలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 29 వ డివిజన్ లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తంరావు దాల్వి, టిపిసిసి ఉపాధ్యక్షులు బి శోభారాణి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోని రాగానే అమలు చేయనున్న గ్యారంటీ స్కీమ్ లను ప్రజలకు వివరించడం జరిగింది.రామన్నపేటలో ఉదయం గాంధీ బొమ్మ దగ్గర నుండి ప్రజాదీవన కార్యక్రమం ప్రారంభించి గంగాపుత్ర సంఘం, ఎస్సీ కాలనీ, కుంటి భద్రయ్య టెంపుల్ వెంకటేశ్వరా స్వామి టెంపుల్ వెనకాల, పాపయ్యపేట చమన్ మీదుగా సాగి ఓవెస్ నగర్ వద్ద ముగిసింది. గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి నిధులు రావటం లేదు ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం సమకూర్చుకోవడానికే ఉపయోగించుకుంటున్నారు, ప్రజలకు ప్రజలు ఎప్పుడూ నిర్బంధం భయభ్రాంతులతో బ్రతకవలసిన దుస్థితి, సీఎం, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఈ నియోజకవర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడిపోయింది రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ వరంగల్ కాజిపేట్ సిటీ ఎంతో వెనుకబడిపోయింది. ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు బందు చేసిండ్లు, హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28 వ స్థానానికి నెట్టివేసినారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య వైద్య సంస్థలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు అక్కరకు రాకుండా వాటి పట్ల విశ్వాసము లేకుండా చేసిండు. హనుమకొండ డ్రైనేజీ కాలువలు రోడ్లమీద పారుతున్నవి, కాకతీయ యూనివర్సిటీని భ్రష్టు పట్టించారు, నగరంలోని ముఖ్యమైన ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. హనుమకొండ సిటీని డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేసి పట్టణాన్ని సిరిసిల్ల, సిద్దిపేట కంటే వెనుకబడేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ ట్రై సిటీని కక్షతో నిర్లక్ష్యం చేసినారు. కట్టించిన డబల్ బెడ్ రూములు కూడా ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. హనుమకొండ నిరుద్యోగులకు పట్టుమని పదిమందికి ఉద్యోగం కల్పించలేదు. ఏ ఒక్క విద్యాసంస్థను పునరుద్ధరించలేదు, నిరుపేద ప్రజలకు ఇంతవరకు ఒక్క డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేని ఎమ్మెల్యే అవసరమా ?

ప్రజలు ఇంకా బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరు .........

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలి, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు సుమారు 20 మంది నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పోరేటర్ బుద్ధా జగన్, ఏఐసిసి ఎస్సీ డిపార్టుమెంటు కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, మైనారిటి సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.





### లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ






### -ముఖ్య అధితిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు గందె నవీన్

**వరంగల్ టౌన్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. దసరా పండగ సందర్భంగా 28 వ డివిజన్ లో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన అధ్యక్షుడు పోరండ్ల రత్నాకర్ రావు చీరలు, మగవారికి నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ గందే నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్ గందె నవీన్ మాట్లాడుతూ కరోనా సమయంలో మనకు పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మనం ఎప్పటికీ మర్చిపోలేము, పరిసరాలు బాగుంటేనే ప్రజలు బాగుంటారు దానికోసం పారిశుద్ధ్య కార్మికుల యొక్క దైనందిన పరిశ్రమ సమాజానికి ఎంతైనా అవసరం అలాంటివారిని సత్కరించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో లయన్స్ క్లబ్ వారు చేస్తున్నారని ఇకముందు కూడా చేస్తారని అన్నారు.




# సంరక్ష హాస్పిటల్ లో కన్నుల పండువగా బతుకమ్మ వేడుకలు





**వరంగల్ టౌన్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ లోని సంరక్ష హాస్పిటల్ వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది కలసి బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ బతుకమ్మ పండుగ వేడుకలో డాక్టర్లు సంధ్య, మాధవి మాట్లాడుతూ తెలంగాణలోనే అతి పెద్ద పండుగ హాస్పిటల్ లో జరుపుకోవడం చాలా ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, డాక్టర్ మాధవి లతో పాటు వైష్ణవి, సరితాశ్రీ, విద్యాధరి, కళ్యాణి, గౌతమి, శైలజ, జ్యోతి , భారతి, అక్షయ, రాజేశ్వరి, ప్రియదర్శిని, ఉమాదేవి, చందన, రజిత, సుజాత, రమ తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల నుంచి బాలలను రక్షించడం మన అందరి భాధ్యత

**ములుగు, అక్టోబర్ 21, మనం న్యూస్ :** జిల్లా కోర్టు సమావేశపు హాల్లో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ మీటింగ్ పివిపి లలిత శివజ్యోతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్వహిచడం జరిగింది. ఈ సదర్భంగా వారు జిల్లాలో రిజిస్టర్ అయిన పోక్సో కేసులు, వారికీ అందిచబడిన నష్ట పరిహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సదర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని ఇపి ప్రేమలత వివరిస్తూ ఇప్పటివరకు 110 మంది బాలలకు నష్ట పరిహారంగా రూ. 40,25,000/- రూపాయలను బాధితులకు వారివారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగింది అని తెలియజేసారు. అంతేకాకుండా భాదిత



బాలలకు కౌన్సిలింగ్ ద్వారా మనో దైర్యాన్ని నింపుతున్నాం అని, బాధిత బాలలను వివిధ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాటశాలలో చేర్పించి ఉత్తమ విద్యను అభ్యసించేలాగా ప్రోత్సాహిస్తున్నాం అని తెలిపారు. ఈ సదర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలిత శివజ్యోతి జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోక్సో ప్రత్యేక కోర్టును సందర్శించి, ఈ పోక్సో కోర్టులో బాధిత బాలలకు స్నేహ పూర్వక వాతావరణం ఉండేలాగా పిల్లల బొమ్మలు/కార్టూన్లు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి లకు మౌకిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు వారు పోక్సో చట్టంపై అవగాహనా కొరకు ప్రత్యేకంగా రూపొందించిన గోడపత్రికలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలిత శివజ్యోతి, జిల్లా ఎస్పి గౌష్ ఆలం, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు ఎసఎపి ఎటూరునాగారం సంకిర్త్, డిఎస్పి ములుగు, జిల్లా సంక్షేమ అధికారి ఇపి ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, సిడిపిఓ స్వాతి తో కలిసి, విడుదల చేసారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ బాలలపై రోజురోజుకు లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి అని ఇది సమాజానికి మంచిది కాదని, బాలల పట్ల జరుగుతున్న ఈ లైంగిక వేదింపులను అరికట్టుట మన అందరి బాధ్యత అని ప్రతిఒక్కరు బాలలకు స్నేహ పూర్వక వాతావరణం కలిపించి బాలల హక్కులను సంరక్షించాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో పలువురి చేరిక...

### -గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ :** మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన పలు కాంగ్రెస్ కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కూస శ్రీను, కూస రాజు, పెంతల రాజి రెడ్డి, పెంతల రంజిత్, సింగిరెడ్డి సురేష్, సింగిరెడ్డి రాజు, కొనుకటి అఖిల్, కొనుకటి నితిన్, లక్కార్సు రాజేష్, పెంతల ప్రవీణ్, శీరంశెట్టి వెంకటేష్, అనుముల మహేందర్, ముస్కు వినయ్, కూస మధు, చెవ్వ మల్లయ్య, గంటి రాజేందర్, మస్కు నవీన్, దిడ్డి రవికుమార్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, చెన్నారావుపేట సర్పంచ్ కుండె మల్లయ్య, ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఎంపీటీసీ దారవత్ శ్రీను,గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం మహేందర్ ,యూత్ అధ్యక్షులు పెండ్లి రాజేశేఖర్, నాయకులు అరిగెల మల్లయ్య, పెంతల బుచ్చి రెడ్డి, అరిగెల రాజు, తోటకూర రాజేష్ , కొనుకటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి చెందిన 90 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక



**నర్సంపేట రూరల్, అక్టోబర్ 21, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి చెందిన 90 కుటుంబాలు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్ద కోర్పోల్ 40, బంజరుపల్లి 15, అజ్మీరా మంగ్యా తండా 18, తోపనపల్లి 17 కుటుంబాలు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరగా వీరిని మండల, స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. నాయిని

**హనుమకొండ, అక్టోబర్ 21, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్రలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 62 వ డివిజన్ లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోని రాగానే అమలు చేయనున్న గ్యారంటీ స్కీమ్ లను ప్రజలకు వివరించడం జరిగింది. సాయంత్రం కాజీపేట 62 వ డివిజన్ లో రహమత్ నగర్ చౌరస్తా నుండి ప్రారంభమై పద్మశాలి వాడ, రహ్మత్ నగర్ మస్జిద్, రహ్మత్ నగర్ పీరీల జెండాలు, మేధా స్కూల్, ఓల్డ్ వెలంగిని స్కూల్, ఓల్డ్ వెంకటేశ్వర టాకీస్ స్ట్రీట్, ఎస్‌బిహెచ్, ఆంధ్ర బ్యాంక్ నుండి సాగి విష్ణుపురి వద్ద ముగుసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారు, ఈ నియోజకవర్గంలో కాజిపేట్ సిటీ ఎంతో వెనుకబడిపోయింది, కాజీపేట బస్టాండ్, ప్రభుత్వ జూనియర్ కాలేజి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండి, కట్టించిన డబల్ బెడ్ రూములు కూడా ఇవ్వడానికి ఇష్టపడటం లేదు, నిరుపేద ప్రజలకు ఇంతవరకు ఒక్క డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేని ఎమ్మెల్యే అవసరమా ? ప్రజలు ఇంకా బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరు, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలి, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలి.